తేదీ: 16.03.2017

ద్రావిడ విశ్వవిద్యాలయం భాషా భవనం సెమినార్ హాలులో గురువారం స్కిల్ డెవలప్‌మెంట్‌పై సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి **కార్యదర్శి గంటా సుబ్బారావు** విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నారా చంద్రబాబునాయుడు గారి సొంత నియోజకవర్గమైన కుప్పంలోని ద్రావిడ విశ్వవిద్యాలయంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా వివిధ రంగాల్లో కుప్పం నియోజకవర్గంలో యువతకు, విద్యార్థులకు టెక్నాలజీపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో కంప్యూటర్ సెంటర్‌ను ఏర్పాటు చేసి అందులో నియోజకవర్గ యువతకు డిజిటల్ అక్షరాస్యతపై శిక్షణ ఇస్తామని చెప్పారు. శిక్షణ పొందిన ఒక్కొక్క విద్యార్థికి నియోజకవర్గంలోని 10 కుటుంబాలను కేటాయించి వారికి నగదు రహిత లావాదేవీలపై పూర్తి స్థాయిలో అవగాహన కల్పించి ప్రజలే స్వయంగా నగదు రహిత లావాదేవీలు చేసుకునే విధంగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమానికి గాను కంప్యూటర్ సెంటర్‌కు వైఫై. ఇంటర్‌నెట్ సదుపాయంతో పాటు 100 ట్యాబ్‌లు. 100 ల్యాప్‌టాప్‌లు ఇస్తున్నామన్నారు. అనంతరం **ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఫర్ హైయర్ ఎడ్యుకేషన్ వైస్ ఛైర్మన్ ఆచార్య వల్లి కుమారి** మాట్లాడుతూ... విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా నియోజకవర్గంలోని యువతకు. విద్యార్థుల్లో డిజిటల్ విద్య సామర్థ్యాన్ని పెంచి సామాజిక. పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామన్నారు.

**ఉమ్నో ప్రెసెంట్ రోబోటిక్ సీఈవో ఆకాష్ సింహా** మాట్లాడుతూ.. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో డ్రోన్ టెక్నాలజీ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సెంటర్ ద్వారా ఇక్కడి యువతకు, విద్యార్థులకు డ్రోన్ టెక్నాలజీపై శిక్షణ ఇస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కుప్పంలో యువతకు టెక్నాలజీపై ప్రేరణ కల్పించి వారిలో నైపుణ్యతా సామర్థ్యాన్ని పెంపొందించి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో భాగంగా ఈ ఏర్పాటు చేస్తున్నామన్నారు. **ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రాజెక్ట్ కన్సల్‌టెంట్ ఎమ్.శైలజ** మాట్లాడుతూ... ఈ స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా బి.కామ్, బిఎస్సీ, బి.కాం కంప్యూటర్స్ విద్యార్థులకు ఆన్‌లైన్, ఇంటర్నెట్, సాఫ్ట్‌వేర్ కోర్సులపై నైపుణ్యాన్ని కల్పిస్తామన్నారు. **ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ** మాట్లాడుతూ... ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారి ప్రోత్సాహంతో ద్రావిడ విశ్వవిద్యాలయంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా కుప్పం నియోజకవర్గ యువత. విద్యార్థులు అనేక రంగాల్లో శిక్షణ పొంది ఉద్యోగ అవకాశాలను అందింపుచుకోవాలని కోరారు. రాబోయే తరం టెక్నాలజీ అయిన డ్రోన్ టెక్నాలజీని యువత అందిపుచ్చుకుని. సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్. ఆచార్య వరదరాజులునాయుడు. ఆచార్య కనకరత్నం. వివిధ శాఖాధిపతులు. అధ్యాపకులు. పరిశోధక విద్యార్థులు. విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



